# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 11 ఫిబ్రవరి, 2025 | పేజీలు : 6


# యువకులు అన్ని రంగాలలో రాణించాలి

### కబడ్డీ క్రీడా జట్లకు బహుమతులు అందజేత



**ప్రజాపక్షం/చండూరుః** యువకులు అన్ని రంగాలలో రాణించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకుంటారని చండూరు ఎస్ఐ ఎన్. వెంకన్న అన్నారు. నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా చండూరు మండలంలో నిర్వహించిన కబడ్డీ క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడా కారుల జట్లకు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి 5వేలు చండూరు టౌన్ జట్టు, ద్వితీయ బహుమతి 25వందలు ఇడికూడ జట్టు , తృతీయ బహుమతి 15వందలు కస్తాల టీం జట్టు గెలుపొంది నగదు బహుమతులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ రాజు, హెడ్ కానిస్టేబుల్ స్వర్ణానాయక్ ,క్రీడాకారులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎస్‌సి, ఎస్‌టి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీల ప్రకారంగా వంద రోజుల్లో పూర్తి చేస్తా అన్న చేవెళ్ల డిక్లరేషన్ పూర్తిగా అమలు చేయాలని, ఇచ్చిన మాట ప్రకారంగా ఎస్టి జాబితాలలో లంబాడి, ఎరుకల, ఆదివాసీ కార్పొరేషన్లను ఏర్పాటు చేయాలని తుర్కపల్లి మండల బిఆరెస్ నాయకుడు రాజేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. ప్రతి కార్పొరేషన్‌కు 500 కోట్ల కేటాయించి అభివృద్ధి చేస్తానని, అదేవిధంగా గిరిజన బంద్ కింద ప్రతి పేద కుటుంబానికి రూ.12 లక్షలు కేటాయిస్తామని చెప్పారని, ముఖ్యంగా గిరిజన కుటుంబం నుంచి పై చదువులకు చదవడానికి వెళ్లే విద్యార్థుల కోసం రూ.25 లక్షలు కేటాయిస్తానని చెప్పి ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీని అమలు చెసి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చిత్తుగా ప్రజలే ఓడిస్తారని హెచ్చరించారు.

## మాదిగ అమర వీరుల కల నెరవేరిన వేళ...

**ప్రజాపక్షం/దేవరకొండ:** 30 సంవత్సరాల పోరాటానికి మూడు నెలల్లో పరిష్కార మార్గాన్ని చూపిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉద్యమాభివందనాలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపిన ఎంఆర్‌పిఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముదిగొండ ఎల్లేష్ మాదిగ అన్నారు. 0402 2025ను మాదిగల విజయోత్సవ దినోత్సవంగా ప్రతి మాదిగ బిడ్డ జరుపుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. 30 సంవత్సరాల ఉద్యమాన్ని గుర్తిస్తూ, సుప్రీం కోర్టు తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చరిత్రాత్మకమైన నిర్ణయం తీసుకొని ఎస్సి వర్గీకరణ చేశారని అన్నారు. దండోరా ఉద్యమంలో పాల్గొని ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని వారి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## లావుడ్య లక్ష్మిని పరామర్శించిన ఎంఎల్‌ఎ

**ప్రజాపక్షం/డిండి:** డిండి మండల పరిధిలోని ఖానాపురం గ్రామం జేత్య తండాకు చెందిన లావుడ్య లక్ష్మి భర్త పత్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని పైనీర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ ఆసుపత్రికి వెళ్ళి లావుడ్య లక్ష్మి ని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఎంఎల్‌ఏ వెంట డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి, ఖానాపూర్ మాజీ సర్పంచ్ తిప్పర్తి విజేందర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు జయంత్‌రెడ్డి లు ఉన్నారు.



## ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నామినేషన్



**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్‌ల పక్రియ సోమవారంతో ముగిసింది. వివిధ రాజకీయ పార్టీల తోపాటు, స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉండేందుకు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ చివరి గడు వరకు 23 మంది అభ్యర్థులు 50 సెట్ల నామినేషన్ లు దాఖలు చేయగా చివరి రోజు 18 27 సెట్ల నామినేషన్లను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కు దాఖలు చేశారు.సోమవారం నామినేషన్లు దాఖలు చేసిన వారిలో భారతీయ జనతా పార్టీ తరపున పులి సరోత్తమ్ రెడ్డి 2 సెట్ల నామినేషన్ దాఖలు చేశారని, లింగిడి వెంకటేశ్వర్లు ప్రజావాణి పార్టీ తరపున 2 సెట్లు నామినేషన్లు దాఖలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజా ఏక్తా పార్టీ తరపున బండారు నాగరాజు 1 సెట్ నామినేషన్ దాఖలు చేశారని వెల్లడించారు. దామెర బాబురావు, ఏలే చంద్రమోహన్, పింగిలి శ్రీ పాల్, ఎస్. సుందర్రాజు, పూల రవీందర్, డాక్టర్ కొల్లిపాక వెంకటస్వామి, తలకోల పురుషోత్తం రెడ్డి లు స్వతంత్ర అభ్యర్థులుగా ఒక్కొక్కరు 2 సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా, కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, తాటికొండ వెంకట రాజయ్య, పన్నాల గోపాల్ రెడ్డి, గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, జెట్టి శంకర్ ,బండారు నాగరాజు, గంగిరెడ్డి కోటిరెడ్డి, ఉపేందర్లు స్వతంత్ర అభ్యర్థులుగా ఒక్కో నామినేషన్ దాఖలు చేసినట్లు ఆమె వెల్లడించారు.

## జనావాసాల్లోకి కొండముచ్చులు...



**ప్రజాపక్షం/నందికొండ:** ఒకవైపు కోతల బెడతతో నందికొండ మున్సిపాలిటీ ప్రజలు సతమతమవుతూ ఉంటే కొత్తగా ఊళ్లోకి కొండముచ్చుల గుంపు వచ్చి చేరుతూ ఉండటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. అవి ఆకారంలో కోతుల కంటే భారీ శరీరంతో పెద్దగా ఉండటంతో వాటిని చూసి ప్రజలు భయపడుతున్నారు. సోమవారం నందికొండ మున్సిపాలిటీలోని హిల్ కాలనీలోకి ఒక కొండముచ్చుల గుంపు వచ్చి హల్ చల్ చేసింది.తినడానికి అటవీ ప్రాంతంలో ఏమీ లేకపోవడంతో కొండముచ్చులు ఇలా జనావాసాల్లోకి వస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఒకవైపు స్థానికంగా కోతుల బెడద తీవ్రంగా ఉండడం,అవి ఇండ్లలోకి చొరబడి చేతికి అందిన వస్తువులను తీసుకువెళుతూఉండటం, దారిన వెళ్లే వాళ్ళని గాయపరచడం ఇలా వీటి ఆగడాలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతూఉంటే, కొత్తగా కొండముచ్చులు వచ్చి చేరడం వాటి సంఖ్య రోజు రోజుకి పెరుగుతూ ఉండటం అవి ఏ విధంగా ప్రవర్తిస్తాయో అని పట్టణ ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. దశాబ్దాల కాలంగా కోతుల ప్రవర్తనకు అలవాటు పడి వాటి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటే, ఈ కొండముచ్చు విషయంలో ఏ విధంగా ఉండాలి అనే సందేహం పట్టణ ప్రజలలో నెలకొంది అయితే వీటిని చూసిన యువకులు, చిన్నారులు, బిస్కెట్లు, పండ్లు ఇతర తినుబండారాలను వాటి చేతికి ఇవ్వడంతో అవి అందుకుని తింటున్నాయి.

## గ్రామాలలో మొదలైన రిజర్వేషన్ల చర్చ

**ప్రజాపక్షం/గుండాల:** సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి రిజర్వేషన్లు ఏవిధంగా ఉండబోతున్నాయో, రిజర్వేషన్లు ఎవరికి వర్తిస్తాయో, రాజకీయ భవిష్యత్తు స్థానిక సంస్థల ఎన్నికల్లో పరీక్షించుకోబోతున్నారో అని గ్రామాలలో రిజర్వేషన్లపై చర్చ మొదలైంది. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై జోరుగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం రిజర్వేషన్లను ఎప్పుడు ప్రకటిస్తుందా అని ప్రతి నలుగురు ఉన్న చోట స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల గురించే మాట్లాడుకోవడం జరుగుతుందని. ఈనెల 15 తర్వాత ఎప్పుడైనా ఏ క్షణంలోనైనా సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సూచనలు ఉన్న నేపథ్యంలో గ్రామాలలో పెద్ద ఎత్తున ప్రజలు చర్చలు జరుపుతున్నారు. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయంపై ఆశావాహుల్లో టెన్షన్ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో రిజర్వేషన్లుపై అభ్యర్థులు ఎవరికి వారే రావాలని కోరుకుంటున్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ పూర్తి అయిన నేపథ్యంలో, ఎన్నికల అధికారులను కూడా ఏర్పాటు చేయడానికి సర్వం సిద్ధం చేయడం జరిగింది.



## కష్టపడ్డ వారికే పదవులు

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ దార యాదయ్య కి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్యకు సన్మానం చేసి స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలిపినారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే వారికి పదవులు వస్తాయని చెప్పడానికి దార యాదయ్య ఒక నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ వినోద మోహన్ రెడ్డి వెంకట నరసింహారెడ్డి సైదులు సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంజారా ఉద్యోగుల సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బంజారా ఉద్యోగుల సంఘం డైరీ, క్యాలెండర్‌ను సోమవారం జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ నల్లగొండలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా వాటిని రూపొందించారని అన్నారు. డైరీ, క్యాలెండర్ కేవలం బంజారాలకే కాకుండా అన్ని వర్గాల వారికి ఉపయోగపడేలా తయారు చేశారన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్ నాయక్, మాతృనాయక్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా విడుదల

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా మండలంలోని 46 గ్రామపంచాయతీల వారీగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓటర్ల జాబితాను స్తానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శేషగిరి శర్మ నోటీసు బోర్డుపై ప్రజల పరిశీలనార్థం సోమవారం పెట్టారు. నామినేషన్ నోటిఫికేషణ్ వెలువడేలోగా గ్రామాల్లో ఓట్లు నమోదు కొనసాగుతుందన్నారు. అనుబంధ జాబితా కూడా వస్తుందన్నారు. కార్యక్రమంలో కరుణాకర్‌రావు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.





## నేడు బాలభవన్‌లో సినీ స్వరాభిషేకం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఘంటసాల, ఎన్‌టిఆర్, ఎఎన్‌ఆర్, ఎస్‌పి బాలసుబ్రమణ్యంల వర్ధంతి, జయంతుల సందర్భంగా జిల్లా కేంద్రంలోని బాల భవన్‌లో సినీ స్వరాభిషేకం సుస్వరాల నిరాజనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బాలభవన్ సభ్యులు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో సునీ స్వరాభిషేకం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో కళల అభివృద్ధి, కళాకారులను ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని గాయని, గాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమలో బాలభవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణరెడ్డి, హమీద్ ఖాన్, జూనియర్ ఘంటసాల, అరవీంద్, వీరు నాయుడు పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** వినియోగదారుల మన్ననలు పొందేలా ఆరోగ్యకరమైన, తాజా పానియాలు అందించాలని 44వ వార్డు మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంజి రోడ్డులో లస్సీ షాప్ ఫ్రాంచైసీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వీట్ లస్సీ, సాల్టెడ్, లస్సీ విత్ ఐసీక్రంతో పాటు అన్ని రకాల పండ్ల రసాలు, ఐస్ క్రీంలు లభించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిర్వహకులు రమేష్, లక్ష్మ ణ్, నాగరాజు, దయాకర్, వెంకటేష్, ఏడుకొండల్, నర్సింహ్మా పాల్గొన్నారు.

## దేవాలయ పునర్నిర్మాణానికి విరాళం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** మండలంలోని జూలూరు గ్రామంలో ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవస్థాన పునఃనిర్మాణానికి పిల్లాయిపల్లి గ్రామానికి చెందిన డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి రూ.20 వేల విరాళాన్ని సోమవారం దేవాలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయం అధ్యక్ష ధర్మకర్తల సభ్యులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఫకీరు నర్సిరెడ్డి, కాసుల అంజయ్య దాసరి నర్సింహా, ఒంట్టెదు వెంకటేష్, పాముకుంట్ల కిషన్, జెల్లా వెంకటేష్, పెరుమాండ్ల దానయ్య, బోచ్చు లచ్చయ్య, ఎల్లయ్య, యాదయ్య, బాలయ్య, లచ్చయ్య, బలరాం, సిరిపంగి స్వామి తదితరులు ఆయన వెంట ఉన్నారు.



## బిసిలను మోసం చేసిన ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** బీసీలను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. సోమవారం భువనగిరిలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వేతో బడుగు బలహీన వర్గాలకు అన్యాయం చేశారన్నారు. లెక్కలను చూస్తుంటే అశాస్త్రీయంగా సర్వే చేసినట్టు అనుమానం ఉందన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కుల గణన సర్వేను మరలా రీ సర్వే చేయాలన్నారు. 56 ప్రశ్నలతో కులగణన చేశారని కుటుంబాల ఆస్తులు బ్యాంకులో వివరాలు అడగటం ఏంటని ప్రశ్నించారు. సవరించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని బిక్షమయ్య గౌడ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కోట ఇవ్వాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జడల అమరేందర్ గౌడ్, ఎనబోయిన ఆంజనేయులు, కర్ర వెంకటయ్య, వస్పరి శంకరయ్య, తోటకూరి అనురాధ, బబ్బురి రవీంద్రనాథ్ గౌడ్, పెంట నరసింహ, పిట్టల అశోక్, నీల ఓం ప్రకాష్ గౌడ్, ఎండి.ఖలీల్, అబ్బగాని వెంకట్, జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, మెడబోయిన గణేష్ పాల్గొన్నారు.

## రేకుల షెడ్ నిర్మాణం



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** ప్రభుత్వ పాఠశాలలకు దాతలు సహకారం అందించి తోడ్పడాలని, పెందలకడనే లేచి చదివితే చదువులో వెనుకబడిన వారు మొద్దులు కూడా బుద్ధులా తయారు అవుతారని మోటకొండూర్ ఎంఈఓ కే.రఘురాంరెడ్డి, ప్రముఖ కవి, గాయకుడు చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రాంరెడ్డిలు అన్నారు. వారు సోమవారం మోటకొండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.20వేల ఆర్థిక సహయంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజన వంటశాల కోరకు నిర్మించిన రేకుల షెడ్‌ను చైర్ పర్సన్‌లు కంది చంద్ర కళ, వెంకట్ రాంరెడ్డిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం చంద్ర కళ, వెంకట్ రాంరెడ్డిలను శాలువా మెమోంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కంది అనిల్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ ఏనుగు నాగిరెడ్డి, శ్వేతా రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత విద్య,వైద్యం అందించాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హమాలీల కుటుంబ సభ్యులకు ఉచిత విద్య,వైద్యం అందించి పారిశ్రామిక వాడలో విశ్రాంతి భవనం నిర్మించాలని హమాలీల కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు మేకల నాగేశ్వర రావు కోరారు. సోమవారం హుజూర్‌నగర్ రైస్‌మిల్స్‌లో పనిచేసే హమాలీ కార్మికసంఘం నాయకులు రైస్‌మిల్స్ యాజమాన్యంకు పలు డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హమాలీల సంఘం గౌరవ అధ్యక్షులు మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ధరలపై 30శాతం ఇవ్వాలని,బోనస్,పిఎఫ్,గ్రాట్యూటి వంటి సౌకర్యాలను కల్పించాలని కోరారు. పూణెలో పాండురంగ హడావు నాయకత్వంలో హమాలీలంతా సంఘటితమై పోరాడి అనేక హక్కుల సాధించుకున్నారని తెలియజేశారు. బస్తాలు మోసి మోసి మోకాళ్ళు,వెన్నుముక్కలు అరిగిపోతున్నాయని వారికి ప్రభుత్వమే వైద్య సహాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులు పాత్తబోయిన గురవయ్య,రాజు,పటేల్,ప్రభు,చిన్న నాగేశ్వరరావు,ముఖేష్,పొలిశెట్టి నరసింహారావు,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


## నంది అవార్డు పురస్కారం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జిల్లా కేంద్రానికి చెందిన నెల్లుట్ల వెంకటేశ్వర్ రావుకు నంది అవార్డు పురస్కారం లభించింది. సోమవారం హైద్రాబాద్‌లో త్యాగరాజ గాన సభ ఆడిటోరియంలో తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ డాక్టర్ యువి రత్నం, జాతీయ కన్వీనర్ డాక్టర్ ధనాశి ఉషారాణిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పురస్కారాల కార్యక్రమంలో హైకోర్టు రిటైర్డ్ జడ్జీ జగదీశ్వర్ రావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈకార్యక్రమంలో భాజపా నాయకులు మద్దిశెట్టి సామ్యేల్, కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ చెన్నయ్య, పాడుతా తీయ్యగా ఫేమ్ రాజబాబు, ప్రొపెసర్ మాల కొండయ్య, డాక్టర్ రవి కుమార్ రెడ్డి పాల్గొన్నారు.




## ఆర్థికసాయం

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని మునిరాబాద్ గ్రామానికి చెందిన పాండాల శ్రీలత భర్త ప్రవీణ్ గౌడ్, గత కొన్ని రోజుల క్రితం హార్ట్ ఎటాక్‌తో మరణించారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న పదవ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జలాల్ పురం (2006/2007) బ్యాచ్ విద్యార్థులు శ్రీలత కుటుంబాలు పరామర్శించి సోమవారం రూ.81,500 ఆర్థిక సాహయం అందజేశారు. వారి స్నేహితురాలు కుంటుంబానికి ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకర విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె స్నేహితులు, స్నేహితురాలు పాల్గొన్నారు.





## రామాలయంలో పల్లకీసేవ

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్‌లో వేంచేసిన శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో జరుగుతున్న అధ్యయనోత్సవాల్లో భాగంగా సోమవారం పాతఃకాలంలో పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. నమ్మాళ్వార్లు పల్లకిలో వేంచేసి దేవాలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. ఆలయంలో భద్రపీఠంపై నమ్మాళ్ళార్లు వేంచేసి షోడషోపచార పూజలను అర్చకులు చేశారు. ప్రధాన అధ్యాపకులు శ్రీమాన్ బదరీ నారాయణాచార్యులు నమ్మాళ్వార్ల వైభవాన్ని,పరవమ పదోత్సవ ప్రాముఖ్యతను భక్తులకు వినుల విందుగా వివరించారు. తితిదే ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ తిరుప్పావై ప్రచారకులు ముడుంబై దామోదరా చార్యులు పాడిన ఆళ్వరు కృప సేవయే కీర్తన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి,అధ్యాపకులు శ్రీమాన్ రామచంద్రా చార్యులు,స్థానాచార్యులు,అర్చకులు మురళీకృష్ణమా చార్యులు,భాస్కరా చార్యులు,గుండా ఆండాలు, ఉప్పల పద్మ,వెన్న పద్మ,వంకాయల పద్మ,పిచ్చమ్మ,భారతమ్మ,సుకన్య,లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరం




**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** ఇన్నర్ వీల్ క్లబ్ మరియు శ్రీ ఆర్కే హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం సోమవారం మధ్యాహ్నం పగిడిపల్లి పాత కలెక్టర్ ఆఫీస్ వద్ద ఎస్టీ హాస్టల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. తదనంతరం హాస్టల్ విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ సైన్స్ సోషల్ తదితర అంశాలపై క్విజ్ కార్యక్రమం నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కె.అరుణ, సెక్రటరీ డాక్టర్ చావా అశ్లేష, ట్రెజరర్ సి.వెంకమ్మ, ఫాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ జయశ్రీ, దొంత సుమిత్ర, సి.డబ్ల్యూసి చైర్మన్ ఇన్నర్ వీల్ ఫాస్ట్ ప్రెసిడెంట్ బండారు జయశ్రీ, స్కూల్ ప్రిన్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రంప్ దురహంకార చర్యలను ఖండించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** అమెరికలో భారతీయులకు బేడీలు వేసి వెనక్కిపంపుతున్న ట్రంప్ దురహంకార చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని సిపిఐఎంఎల్ మాల్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ట్రంప్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, నాయకులు ఎస్‌కె సయ్యద్, చిత్తలూరి లింగయ్య, గులాం హుస్సే న్, చంద్రకళ, పద్మ, వీరబాబు, శేషగిరి, పరమేష్ పాల్గొన్నారు.





## ఘనంగా అంబటి సోమన్న జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఐఎన్‌టీయుసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న జన్మదిన వేడుకలను పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సోమన్నచే కేక్‌ను కట్ చేయించి శుభాకాంక్షలు తెలుపగా డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్ శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, మాడుగుల శ్రీనివాస్, చిలుకూరి బాలు, పెరిక వెంకటేశ్వర్లు, సైదులు, పోలగాని వెంకటేష్, బెజ్జం సాయి, గుండు నరేందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానేశ్వర్ మృతి బాధాకరం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని వినాయక నగర్‌కు చెందిన బత్తుల జ్ఞానేశ్వర్ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గత గురువారం బత్తుల జ్ఞానేశ్వర్ మహబూబ్‌నగర్‌లో వైద్య విద్య కోర్సు చదువుతూ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. సోమవారం రవీంద్రకుమార్, బిఆర్ఎస్ నాయకులతో కలిసి జ్ఞానేశ్వర్ తల్లితండ్రులను పరామర్శించి, జ్ఞానేశ్వర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించి జ్ఞానేశ్వర్ ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. రైబస మాజీ అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, యువజన అధ్యక్షుడు రమావత్ తులసిరాం, పెద్దిశెట్టి సత్యం, తోటపల్లి శ్రీను, పాండు, జవహర్‌లాల్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/చింతలపాలెం:** విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి చెడు వ్యసనాల బారీన పడవద్దని హెచ్‌సి నాగేశ్వరరావు అన్నారు. జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అదేశాల మేరకు సోమవారం మేళ్లచెరువు మండల కేంద్రంలోని కృషి పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామంలో, ప్రతి పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసాగాళ్ల పట్ల మోసాలకు గురి కావద్దని అన్నారు. అనంతరం పోలీస్ కళాజాత వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్, పోలీస్ సిబ్బంది గోపి, రాంకుమార్, యల్లయ్య, గోపయ్య, కృష్ణచారి, నాగార్జున పాల్గొన్నారు.



## పాస్టర్స్ పెలోషిప్ నియోజకవర్గ అధ్యక్షుడిగా దేవసహాయం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ నియోజకవర్గ ఫాస్టర్స్ పెలోషిప్ నూతన కమిటీ అధ్యక్షుడిగా సీనియర్ ఫాస్టర్ రెవ.మీసా దేవసహాయంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సోమవారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లోని జిల్లా ఉపాధ్యక్షులు రేవ అన్నేపాక రజనీకాంత్ హోప్ పెంతు కోస్తు చర్చ్ నందు జిల్లా ఫాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రేవ. జి. డేవిడ్ రాజు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రబాకర్,జిల్లా కార్యదర్శి రెవ.మాతంగి పీటర్,రెవ.డా.జిఆర్ అబ్రహమ్,గౌరవ సలహాదారులు రెవ. మేడి పాల్,రెవ.రెమిడాల రూబెన్,బొక్క ఏలియారాజు,రెవ.వి.యోషయా,రెవ.జలగం జేమ్స్,రెవ.ఏర్పుల క్రిసోటఫర్,రెవ.డి. జాన్‌ప్రకాశ్ ల ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ ఫాస్టర్స్ పెలోషిప్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అలాగే హుజూర్‌నగర్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మనోజ్‌కుమార్,ఉపాధ్యక్షులుగా పోలకట్ల ధర్మయ్య,ప్రధానకార్యదర్శిగా పాతకోటి దేవదానం,రెవ.బత్తుల జ్యోయల్,సహాయకార్యదర్శిగా జాషువా నాయక్,గోపి,కోశాధికారిగా పెదపంగ అమోస్,సొలేమాను రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన నూతన కమిటీని పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవ.పాపగంటి హనోక్ పీటర్,పాతకోటి జాషువా,ఆర్.దానియోలు,రెవ.తలకప్పల దయాకర్,పౌల్,జేమ్స్,జాకబ్,దేవభిక్షం పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సైన్స్‌పట్ల అవగాహన కలిగి ఉండాలి



**ప్రజాపక్షం/మునగాల:** ప్రతి ఒక్కరు సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని మునగాల మండల విద్యాధికారి పి.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాయిగాయత్రి పాఠశాలలో సైన్స్‌ఫెస్ట్ కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. వివిధ తరగతులకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు 100కు పైగా సైన్స్‌పై తయారు చేసిన నమూనాలను పాఠశాల కరస్పాండెంట్ అర్వపల్లి శంకర్‌తో కలిసి పరిశీలించారు. పిల్లలు భావిభారత పౌరులుగా ఎంతో సృజనాత్మకత దేశానికి ఎంతో అవసరమని, ఇలాంటి ప్రయోగాలు నూతన ఆవిష్కరణలు చేసి విద్యార్థులు దేశాన్ని అభివృద్ధి పథం వైపు తీసుకెళ్లాలని కోరారు. పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు సైన్స్ ఫెస్ట్‌ను తిలకించేందుకు బారులు తీరి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఉషారాణి, ఎవో ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## యాసంగిలో స్వల్పకాలిక రకాలు నాట్లు



**ప్రజాపక్షం/మునగాల:** యాసంగిలో స్వల్పకాలిక రకాల వరి విత్తనాలను నాట్లు వేసుకోవాలని, అప్పుడే సరైన సమయంలో నాటు ఎపుగా పెరిగి కంకి మంచిగా ఈను తుందని కంపసాగర్ పరిశోధన కేంద్ర శాస్త్రవేత్తలు శ్రీదర్, సంధ్యారాణి లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని తాడ్వాయి, వెంకట్రాంపురం గ్రామాలలో వరిలో త్వరగా పిలకలు వస్తున్నాయని, వెంటనే ఈని చిన్న కంకులు వేస్తున్నాయని రైతుల పిర్యాదు మేరకు కోదాడ వ్యవసాయ సంచాలకులు యల్లయ్య అదేశాల మేరకు వరి పొలాలను పరిశీలించారు. డిసెంబర్ మొదటి వారంలో నారుమడి వేసుకోవాలని, తల్లికర్ర ఈనటం గమనించినప్పుడు బూస్టర్ డోస్‌గా ఎకరానికి 35 కిలోల యూరియా వేయనట్లయితే ఒక బస్తా యూరియా వేసుకున్న పది రోజుల్లో మరో బస్తా యూరియాతో పాటు పోటాస్ కలిపి వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాధికారి రాజు, ఎఇవోలు, రైతులు శివకృష్ణ, నాగయ్య, సైదులు, ఉపేందర్‌రావు, రెగంటి అరవింద్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముదురునారు నాటు వేయడంతో తక్కువ సమయంలో పిలకలు



**ప్రజాపక్షం/కోదాడరూరల్:** యాసంగిలో స్వల్పకాలిక రకాల వరి విత్తనాలను నాట్లు వేసుకోవాలని, అప్పుడే సరైన సమయంలో నాటు ఎపుగా పెరిగి కంకి మంచిగా ఈను తుందని కంపసాగర్ పరిశోధన కేంద్ర శాస్త్రవేత్తలు శ్రీదర్, సంధ్యారాణి లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కూచిపూడి, రెడ్లకుంట గ్రామాల్లో రైతుల వరి పొలాలను పరిశీలించారు. రైతులు వరి పొలం తయారు చేసేటప్పుడు అడుగు మందుతో పాటు సరిపడా యూరియా వేయకపోవడంతో తల్లి కర్ర ముందుగా ఈను తుందని అన్నారు. జింకులోపం లేకుండా ప్రతి యాసంగిలో ముడిజింక్ వేసుకోవాలని, చిలామిన్ జింక్‌ను రెండుసార్లు పిచికారి చేయాలన్నారు. ఒకవేళనీరు లేక బెట్టకు గురైతే స్వల్పకాలిక రకాల ఇంకా తర్వగా అన్ని కర్రలు ఇని, కంకులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పాలెం రజిని, వ్యవసాయ విస్తరణ అధికారి మహేష్, రైతులు శ్రీనివాసరావు, సన్నిదానం, రమణ, మధు, బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎలక్షన్ల నిర్వహణకు సన్నాహాలు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ప్రభుత్వం ఎట్టకేలకు ఎంపీటీసీ, జడ్పిటిసిల ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు మొదలుపెట్టిన నేపథ్యంలో పోచంపల్లి మండల ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎలక్షన్లకు సంబంధించి మండలంలో ఎక్కడెక్కడ పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలనే విషయమై నేడు పోచంపల్లి మండలంలోని 10 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహనకై ఓటర్ లిస్టు ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితా విడుదల చేయనున్నట్లు ఎంపీడీవో రాపర్తి భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాజాగా ఓటర్ల జాబితా కూడా విడుదల చేసి ఎంపీడీవో కార్యాలయంలో నోటీస్ బోర్డ్ పై అందరికీ అందుబాటులో ఉంచారు. ఓటర్లు జాబితా పై నేటి నుండి13వ తేదీ వరకు ముసాయిదా పోలింగ్ స్టేషన్లపై అభ్యంతరాలు సూచనలను స్వీకరిస్తారు. 13న అన్ని రాజకీయ పక్షాలతో సమావేశం నిర్వహించనున్నారు. ఈ నెల14న ముసాయిదా పోలింగ్ స్టేషన్‌లపై అభ్యంతరాలు సూచనలను పరిగణలోకి తీసుకొని పోలింగ్ స్టేషన్ల తుది జాబితా తయారుచేసి, జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి ఆమోదం కోసం పంపిస్తారు. 15న జిల్లా కలెక్టర్ ఆమోదంతో ఖరారు కాబడిన ఓటర్ల లిస్ట్ పోలింగ్ స్టేషన్లతో సహా తుది జాబితా మండల పరిషత్ కార్యాలయంలో ప్రదర్శించనున్నట్లు ఆయన తెలిపారు.

## కార్యకర్తల సమావేశానికి తరలిరావాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** నల్లగొండ జిల్లా కేంద్రంలో బుధవారం రోజు మేడి పాపన్న ఆధ్వర్యంలో నిర్వహించే ఎంఆర్‌పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు తరలిరావాలని ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు అన్నేపాక సంజీవ మాదిగ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరముల సుదీర్ఘ పోరాటం ఫలితంగా మాదిగ ఉప కులాల ఏ, బి, సి, డి వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అభినందనీ యం అని అన్నారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పిఎస్ దేవరకొండ అధికార ప్రతినిధి అందుగుల సీతయ్య మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర ప్రసాద్ మాదిగ, పట్టణ అధ్యక్షుడు అన్నేపాక సహదేవ్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌కు పరామర్శ



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ స్వర్గీయ షేక్ జహంగీర్ తండ్రి షేక్ మహబూబ్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న దేవరకొండ మాజీ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ మారం రవీందర్‌రెడ్డిలు సోమవారం కొండమల్లేపల్లిలో మహబూబ్ ఇంటికి వెళ్ళి ఆయనను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. మహబూబ్‌ను పరామర్శించిన వారిలో మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ ఎంపిటిసి ఇస్లావత్ శంకర్, పంగ మల్లయ్య, బోడ యాదయ్య, మూడావత్ మంగ్యానాయక్, యాదయ్య, శ్రీనివాస్ ఉన్నారు.

## పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** విద్యార్థులు చక్కగా చదుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రధానోపాధ్యాయులు వెంకన్న అన్నారు. మండల పరిధిలోని బండరామారం జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు, పెన్నులు, ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు డిక్షనరీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిక్షనరీ రచయిత హకీమ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**ప్రజాపక్షం/చింతలపాలెం:** మండలంలో బిఆర్ఎస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, త్వరలో జరగబోయే ఎంపిపి, జడ్పిటిసి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మధిర సత్యనారాయణరెడ్డి అన్నారు. సోమవారం చింతలపాలెం మండల కేంద్రంలో టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మోర్తాల వెంకటరెడ్డి, కొత్తమది వెంకట రెడ్డి, పోల్నేని శ్రీనివాసరావు, పెరుగు సుబ్బారావు, గోపిరెడ్డి శివారెడ్డి, పోతంశెట్టి శ్రీనివాసరావు, చిలకల రోషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా విడుదల



**ప్రజాపక్షం/చింతలపాలెం:** త్వరలో జరగబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో సోమవారం మండల ఓటర్ల జాబితాను ఎంపిడివో భూపాల్‌రెడ్డి విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని వార్డుల వారిగా ఓటర్ల జాబితాను విడుదల చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగుల్‌మీర, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వామి కుటుంబసభ్యులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గడ్డం స్వామి ప్రథమ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గ్రామానికి చేరుకోని స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య, మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్‌బాబు, ఎండి.ఆమీర్, సింగిల్‌విండో డైరెక్టర్ మంగళపల్లి కొండల్‌రెడ్డి, నాయకులు బత్తుల వెంకన్న, జాడ సంతోష్, జోగుల సత్యనారాయణ, బద్దం గోపాల్, దశరథ, నాగరాజు, ప్రదీప్, కిరణ్, స్వామి పాల్గొన్నారు.



## మాదిగ బిడ్డలకు అందించే ఫలాలు దగ్గరలోనే ...

**ప్రజాపక్షం/మునగాల:** మాదిగ బిడ్డలకు అందించే ఫలాలు దగ్గరలోనే ఉన్నాయని, ఎస్సీ వర్గీకరణను ఆమోదించేందుకు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎంతో శ్రమిస్తున్నాడని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెంకట్రాపురం గ్రామంలో జరిగిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లక్ష డప్పులు, వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శన సభకు మంద కృష్ణ మాదిగ నుండి ఏ క్షణంలోనైనా పిలుపు రావచ్చని, ఈలోపు మన ఆయుధాలైన డప్పు, చిర్ర చిటికెన పుల్ల ను తయారు చేసుకోవాలని అన్నారు. అనంతరం నూతనగ్రామశాఖను జిల్లా ప్రధాన కార్యదర్శి పాత కొట్ల నాగరాజు,ఎంఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా



ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షునిగా జిల్లేపల్లి నాగి, ఉపాధ్యక్షులుగా చింత సైదులు, ప్రధాన కార్యదర్శిగా మామిడాల నాగరాజు, కార్యదర్శిగా రెడపంగు లింగయ్య, కోశాధికారిగా జిల్లేపల్లి వీరబాబు తో పాటు మరో పది మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గద్దల అశోక్ పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు చేపట్టిన పంచాయతీ కార్యదర్శి



**ప్రజాపక్షం/తిరుమలగిరి :** సాగర్ మండల కేంద్రానికి చెందిన పంచాయతీ కార్యదర్శి పారిశుద్ధ్య పనులను సోమవారం ముమ్మరం చేశారు , మండల కేంద్రంలోని ప్రధాన వీధులలో ఉన్న మురికి కాలువలను ఇప్పటికే శుభ్రం చేయిస్తున్నారు.వీధులలో ఉన్న చెత్త చెదారాలను ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ వర్కర్స్ తో శుభ్రం చేయిస్తూ చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నారు.మండల కేంద్రంలోని వీధులలో స్తంభాల వద్ద వెలగని వీధి దీపాలను తొలగించి వాటి స్థానంలో కొత్త వాటిని వేయిస్తున్నారు.గ్రామంలోని ట్రాన్స్ఫార్మర్ల వద్ద కంపచెట్లు ఉండడంతో వాటి తొలగింపుకు చర్యలు చేపట్టారు.ఇప్పటికే మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే త్వరితగతిన సమస్యలు తీర్చుతున్న పంచాయతీ కార్యదర్శిని గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా : భిక్షమయ్యగౌడ్

**ప్రజాపక్షం/గుండాల :** బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా అని ఆలేరు మాజీ ఎంఎల్ఏ బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని సీతారాంపురం, సుద్దాల, బ్రాహ్మణపల్లి, మసాన్‌పల్లి గ్రామాలలో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారు అయిందని, సమాయానికి నీరు లేక, రైతు బంధు, రైతు భరోసా లేక రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. కేసీఆర్ పాలనలో రైతులను రాజులను చేసి ప్రతి రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉందని గుర్తు చేశారు. అనంతరం సినియర్ జర్నలిస్టు అట్ల మల్లారెడ్డి తండ్రి సత్తిరెడ్డి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాంరెడ్డి, పాండరి, రామకృష్ణారెడ్డి, బాల్‌రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## వీధి కుక్కలకు స్టెరిలైజ్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో కుక్కల బెడద తప్పించే ప్రయత్నంలో భాగంగా మున్సిపల్ అధికారులు స్టెరిలైజ్ కార్యక్రమం సోమవారం చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా కుక్కల కాటుకు పలువురు గురై ఇబ్బందులుపడుతున్నారని అనేక ఫిర్యాదులు చేశారు. ఎట్టకేలకు స్వతంత్ర అనే సంస్థ నిర్వాహకులు సోమవారం ఉదయం కుక్కలను పట్టుకునే కార్యక్రమం చేపట్టారు. పట్టుకున్న కుక్కలను వెంటనే నల్లగొండ జిల్లా కేంద్రంలోని స్టెరిలైజేషన్ కేంద్రానికి పంపి ఇంజెక్షన్లను ఇవ్వనున్నట్లు మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ తెలిపారు. వీది కుక్కలు, పెంపుడు కుక్కలకు కూడా స్టెరిలైజ్ చేస్తామన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలోని నీర్నెముల గ్రామానికి చెందిన చిప్పలపల్లి రామక్క ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న జాంబవ మహాసే నాయకులు సోమవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.12600 ఆర్థిక సహాయాన్ని అందచేశారు. కార్యక్రమంలో నోముల యాదగిరి, నోముల సుదర్శన్, చిప్పలపల్లి రవీందర్, నోముల మల్లేష్, విష్ణు, పరుశురాముఉల, ముత్యాల శివ, చిప్పలపల్లి రామచంద్రం, నోముల కృష్ణ, రాములు పాల్గొన్నారు.






## పర్యావరణం, వాతావరణం పట్ల అవగాహన పెంచుకోవాలి

**ప్రజాపక్షం/కోదాడ :** విద్యార్థి దశ నుండే పర్యావరణం, వాతావరణం పట్ల అవగాహన పెంచుకోవాలని మండల విద్యాధికారి ఎండి సలీంషరీఫ్ అన్నారు. సోమవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పర్యావరణం, వాతావరణంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్‌జిసి (జాతీయ ఆకుపచ్చ సైనిక దళం) కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పర్యావరణం పట్ల అవగాహన కోసం ర్యాలీ నిర్వహించారు. సూర్యాపేట జిల్లాలో ఎన్‌జిసి కార్యక్రమం కింద కోదాడ బాలుర ఉన్నత పాఠశాలతో పాటు మరో 13 పాఠశాలలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ఎల్. దేవరాజు, పాఠశాల ఇన్‌ఛార్జి మార్కేండేయ, ఉపాధ్యాయులు బడుగుల సైదులు, కనకమ్మ, ముక్తార్, వీర బ్రహ్మచారి, అశోక్‌గౌడ్, రవి పాల్గొన్నారు.

## ఘనంగా అనంత స్వర్ణగిరి శ్రీ మహాలక్ష్మి దేవి ప్రథమ వార్షికోత్సవం



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** కక్కిరేణి గ్రామంలో గల శ్రీ మహాలక్ష్మి శ్రీమన్నారాయణ దేవాలయం ప్రథమ వార్షికోత్సవలో భాగంగా ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మ లు నిర్వహించిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఘనంగా నిర్వహించిన సంృతిక కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బండ సాగర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్, తుమ్మలగూడెం మాజీ సర్పంచ్ దాసరి రాజు,కంబాలపల్లి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తిరెడ్డి,వంగాల శీను,కృష్ణారెడ్డి,వర్రె శీను,ఆవుల సైదులు, వర్రె మల్లయ్య, దాసరి పుల్లయ్య,భగవంతు, మల్లారెడ్డి, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

## చెరువుగట్టులో మాజీ ఎమ్మెల్యే కంచర్ల ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** మండలంలోని చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి సోమవారం కుటుంబ సమేతంగా రామలింగేశ్వర ని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ స్వామివారి ఆశీర్వాదం తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో వర్ధిల్లాలని భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థించారని తెలిపారు.వీరి వెంట నల్గొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దంపతులు రేగటి మల్లికార్జునరెడ్డి శోభ, చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్లబాలకృష్ణ,పెద్ద అంబర్పేట్ కార్పొరేటర్ బలరాం రేగట్టే మహేందర్రెడ్డి మేరెడ్డి శ్రీనివాసరెడ్డి లక్ష్మణ్ పాల్గొన్నారు.



# దివ్యాంగుల అభ్యున్నతికి ప్రణాళికబద్ధంగా చర్యలు

**-కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** దివ్యాంగుల అభ్యున్నతికి ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు తమ సమస్యలు తెలుపుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి వినతి పత్రం సమర్పించారు. ఖమ్మంజిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నందు ఆటో స్టాండ్ ఒకే సంఘానికి కాకుండా వివిధ సంఘాలకు లేదా టెండర్ రూపంలో ఇచ్చేవిధంగా ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో బిజీ సెంటర్లలో స్త్రీ టీ స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని పేద, దివ్యాంగ మహిళలకు కూడా టీ స్టాల్స్‌ను కేటాయిస్తామని వివరాలు అందించాలని సూచించారు. దివ్యాంగుల కుటుంబ పరిస్థితులను, స్థితిగతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే ఇందిరమ్మ ఇండ్లలో కూడా దివ్యాంగులకు ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ద్వారా వివిధ వారీగా ప్రతి అర్హునికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. స్వయం ఉపాధి క్రింద యూనిట్ల ఏర్పాటుకు ఆసక్తి గల దివ్యాంగుల పేర్లు, దరఖాస్తులు అందించాలని మహిళలు ఎవరైనా ఉంటే మహిళా శక్తి క్రింద అందిస్తామని పురుషులకు ఇతర పథకాల క్రింద బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. స్వయం ఉపాధి యూనిట్ల గ్రౌండింగ్ కంటే ముందు దివ్యాంగులు ఏర్పాటు చేసే వ్యాపారం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలో మహిళా శక్తి క్రింద మహిళలకు వ్యాపారాలు చేయడం పట్ల శిక్షణ అందిస్తున్నామని ఆసక్తి గల దివ్యాంగులు ఉంటే వారికి కూడా లాభసాటిగా వ్యాపారం చేయడం, అవసరమైన అనుమతులు, పెట్టుబడి, మార్కెటింగ్ తదితర అంశాలపై శిక్షణ అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. కలెక్టరేట్ వద్ద దివ్యాంగుల కోసం ర్యాంపు ఏర్పాటు చేశామని వారి సహాయార్థం ప్రత్యేకంగా సిబ్బందిని సైతం నియమించడం జరిగిందన్నారు. నగరంలో వచ్చే మాల్స్, ఇతర నిర్మాణాలకు కూడా ర్యాంపులు ఉంటేనే అనుమతులు జారీ చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లాఅధికారులు,దివ్యాంగులు పాల్గొన్నారు.

# సత్తా చాటిన టాలెంట్ విద్యార్థులు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలోని సిద్దారం రోడ్డులో గల టాలెంట్ స్కూల్ విద్యార్థులు జీకే, టాలెంట్ టెస్ట్, స్పెల్ బి, కరాటే పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించి షీల్డ్, గోల్డ్ మెడల్స్ అందుకుని సత్తా చాటారు. పాఠశాలలో సోమవారం జరిగిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు మాట్లాడుతూ 12వ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 లో స్పేరింగ్ విభాగంలో ప్రథమ స్థానాన్ని జాన్ వెస్లీ, స్పేరింగ్, కట్టా విభాగాలలో ధారావత్ హర్షిత్ ప్రథమ స్థానం, జీకే టాలెంట్ టెస్ట్ లో బొల్లోజు సాత్విక్ సాయి సంపత్ ప్రథమ స్థానాన్ని, షేక్ వసీం అక్రమ్ ద్వితీయ స్థానాన్ని, చిన్నంశెట్టి లాస్యశ్రీ తృతీయ స్థానాన్ని, స్పెల్ బి పోటీలలో కొడాలి సుస్మిత ప్రథమ స్థానం, ముప్పాల కావ్య ద్వితీయ స్థానం, కొట్టే మౌనిషా తృతీయ స్థానం, వాడపల్లి రష్మి కన్సోలేషన్ బహుమతి సాధించి షీల్డ్, గోల్డ్ సిల్వర్ మెడల్స్ అందుకున్నారన్నారు. ఘనవిజయం సాధించిన విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపాల్ పులి అరుణ, స్కూల్ ఇన్చార్జి శంకర్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు 246 పోలింగ్ కేంద్రాలు

**ఎంపిటీసీలకు 107 పోలింగ్ కేంద్రాలు**




**ప్రజాపక్షం/ముదిగొండ :** స్థానిక ఎన్నికలకు సంబంధించి మండలం లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపిడిఓ శ్రీధర్ స్వామి తెలిపారు. సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో డ్రాఫ్ట్ ఓటర్ల ముసాయిదా జాబితాను పెట్టారు. ఆ తరువాత ఓటర్ల జాబితా ప్రక్రియను ఆయన మండల పరిషత్ కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తామంతా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. మండలం లో 17 ఎంపిటీసీలకు గాను 107 పోలింగ్ కేంద్రాలను పంచాయితీలకు గాను 246 పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కాగా ఎంపిటీసిలకు మండల కేంద్రం లో ఐదు ప్రభుత్వ కార్యాలయాల్లో నామినేషన్ల కేంద్రాలను గుర్తించినట్లు ఆయన చెప్పారు. అదే విధంగా పంచాయతీ పాలక వర్గాలకు సంబంధించి 9 నామినేషన్ల కేంద్రాలను గుర్తించినట్లు ఆయన వివరించారు. మండలం లో ఎంపిటీసిలు, సర్పంచ్ లకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఎంపిక ప్రక్రియ పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. మండలం లో ఎంపిటీసిలు, సర్పంచ్ లు ఎన్నికల ప్రక్రియ కు సంబంధించి పూర్తి చేసి ఎన్నికల కు సిద్ధం గా ఉన్నామని ఈ సందర్భంగా ఎంపిడిఓ శ్రీధర్ స్వామి పేర్కొన్నారు.

# రాజకీయ పార్టీలు సహకరించాలి



**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచలం, సారపాక పంచాయితీల్లో పోలింగ్ కేంద్రాలు గుర్తింపు, ఆమోదం, అభ్యంతరాల స్వీకరణపై జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు సహకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అన్నారు. సోమవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జనవరి 30న విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం భద్రాచలం, సారపాక గ్రామపంచాయితీల్లో పోలింగ్ కేంద్రాలు గుర్తింపు, ఆమోదం, అభ్యంతరాలు ఈ నెల 13 వరకు పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు చూడాలన్నారు. భద్రాచలం గ్రామపంచాయితిలో 41 వేలు 08 మంది ఓటర్లకు గానూ 60 పోలింగ్ కేంద్రాలు, సారపాక గ్రామపంచాయితీలో 19045 మంది ఓటర్లకు గానూ 36 పోలింగ్ కేంద్రాలు గుర్తించినట్లు తెలిపారు. 11వ తేదిన మండలస్థాయిలో రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా స్థానిక ఎంపిడిఓలకు 12వ తేదిన ఇవ్వాలని, పరిశీలించి 14వ తేదిన తుది జాబితా విడుదల చేస్తామన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ నాగలక్ష్మి, జిల్లా పంచాయితీ అధికారి చంద్రమౌళి, కాంగ్రెస్, సిపిఐ, బిఆర్ఎస్, సిపిఎం పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియదర్శినిలో వర్క్‌షాప్ ప్రారంభం




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని పెద్దతండలో గల ప్రియదర్శిని మహిళ కళాశాలలో ఏఐఎంఎల్, డేటా సైన్స్‌పై ఐదు రోజుల వర్క్‌షాప్‌ను ఆర్‌డిఓ సౌజన్యంతో సోమవారం వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు మాట్లాడారు...దినదినం సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతుందని, దానిని తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఐఓ సంస్థ ప్రతినిధి నామ కార్తీక్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. గోపాల్, అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, కళాశాల సిఎస్‌సి విభాగాధిపతి ఇంజమ్ నరసింహారవు, సిఎస్ఎంఎఐడి విభాగధిపతి ఎం వెంకటేశ్వరరావు, ఈసీఈ విభాగాధిపతి దాసరి రమేష్, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ పి. విజయలక్ష్మి , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వారబంధీ సడలించి పంటలకు సాగునీరు అందించాలి



**ప్రజాపక్షం/వైరా:** సాగర్ జలాల సరఫరాలో వారబంధి సడలించి బిబిసి పరిధిలో చివరి ఆయకట్టు పంటలకు సాగునీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి వైరా మండలం గొల్లెనపాడు గ్రామంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ బోనకల్ బ్రాంచి కెనాల్ వల్లాపురం, అష్టగుర్తి మేజర్, మైనర్ల పరిధిలో చివరి భూములకు సాగునీరు అందక పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందని, ఒకేసారి ఎండలు తీవ్రత పెరగడంతో సాగునీరు అవసరం పెరిగింది అన్నారు. వారబంధి వలన సాగర్ ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందడం లేదని వారబంధి సడలించి ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, నాయకులు అమరనేని వెంకటేశ్వరరావు,నల్లమోతు వెంకటనారాయణ, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు వెంపటి రాజా, ఆళ్ళ శ్రీనివాస్, చంద్ర ప్రసాద్, రాజేంద్రప్రసాద్, కంచర్ల శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, బల్లమంతుల కృష్ణ తదితరులు పాపాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతుల ప్రదానం

**ప్రజాపక్షం/కరకగూడెం:** మండల పరిధిలోని భట్టుపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం మోహన్‌బాబు, కరకగూడెం మండల విద్యాశాఖ అధికారిణి జి. మంజుల ఆధ్వర్యంలో ఎఫ్ఎల్ఎన్ బాల మేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12 ప్రాథమిక పాఠశాలల నుండి 120 మంది విద్యార్థులు, 17 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో ఉన్న సామర్థ్యాలను వెలికితీసే విధంగా వివిధ రకాల కార్యక్రమాలను విద్యార్థులచే నిర్వహించారు. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు హెచ్ఎం అందజేశారు.

# ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి డ్రైవర్ మృతి



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండలంలోని మీనవోలు గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ డ్రైవర్ తాను నడిపే ట్రాక్టర్ కిందపడి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై పి.వెంకటేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా మైలవరంకు చెందిన వేముల లక్ష్మయ్య(45) సోమవారం ఉదయం ట్రాక్టర్ నడుపుకుంటూ ఎర్రుపాలెం నుండి మధిర వెళ్లే క్రమంలో మీనవోలు సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న మట్టి కుప్పను ఎక్కడంతో డ్రైవింగ్ సీట్లో ఉన్న లక్ష్మయ్య ఎగిరికింద పడటంతో ట్రాలీటైర్ తన మీదగా పోయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/భద్రాచలం :** ప్రజావాణిలో వచ్చిన ప్రతీ దరఖాస్తుకు పరిష్కార మార్గాన్ని చూపాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలో నిర్వహించిన ప్రజావాణికి హాజరైన ఆయన జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల అందించిన దరఖాస్తులను స్వీకరించారు. వాటిని పరిశీలించి సంబంధిత అధికారులకు బదలాయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చిన ప్రతీ దరఖాస్తును ప్రత్యేక రిజిష్టర్‌లో నమోదు చేయాలని, అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని, పరిష్కారానికి నోచుకోని వాటిపై సమగ్ర నివేదికలు ఇవ్వాలన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కరిస్తామని నమ్మకంతో అధికారుల వద్దకు వస్తారని, అందుకు అంతా చిత్తశుద్ధితో పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.

